సుందరలాల్ నహతా సమర్పించు
SS & శ్రీకాంత్ & శ్రీకాంత్
ఎంటర్ ప్రైసస్ వారి
పెద్దకొడుకు
దర్శకత్వం:
కె.యస్.ప్రకాశరావు.
సంగీతం.
ఆదినారాయణరావు

పెద్దకొడుకు - కథా సంగ్రహం

పిల్లలు చేసిన తప్పులను సరిదిద్దవలసిన పెద్దలే తప్పులు చేస్తే, పిల్లలు ఏం చేసేది? ఏం చెయ్యాలో సాదృశ్యంగా నిరూపించాడు "పెద్దకొడుకు".

కామరాజు ధనవంతుడు, వ్యసనలోలుడు శాంత అనే అమ్మాయిని పెళ్ళి చేసుకుంటానంటూ, ఆమెతో రహస్య కలాపాలు జరిపాడు. శాంత గర్భవతి అయింది. కామరాజు యిది తెలుసుకుని తప్పుకున్నాడు. మోసపోయిన శాంత దిక్కులేనిదయింది. బిడ్డను కని శాంత చనిపోయింది. లారీల యజమాని ధర్మారావు ఆ బిడ్డను సాకుతున్నాడు. 'శంకర్' అని పేరుపెట్టాడు. శంకర్ జన్మరహస్యం ఎవరికీ తెలియనివ్వలేదు.

కామరాజు అన్నపూర్ణమ్మను పెళ్ళాడతాడు. వారిరువురికీ ఒక మగ బిడ్డ పుడతాడు. 'మోహన్', అని పేరు పెట్టేరు.

శంకర్‌కి చదువు అబ్బలేదు. ముక్కుకు సూటిగా పోయే మనస్తత్వం కలవాడు లారీడ్రైవర్ అవుతాడు. బజాజీలు అమ్ముకునే గౌరిని ప్రేమిస్తాడు.

ధర్మారావు తమ్ముడు చనిపోతే అతని ఐదుగురి కొడుకుల్ని 'లక్ష్మి' అనే కూతుర్ని ధర్మారావు తన యింటనే పెంచుతూ తమ్ముడు చేసిన అప్పులను లారీలను కామరాజువద్ద తనఖాపెట్టి తీరుస్తున్నాడు కామరాజు కొడుకు మోహన్‌కి లక్ష్మితో వివాహం జరిపించాలని నిర్ణయమైంది. మోహన్ పైచదువులకు అమెరికా వెళ్తాడు. స్వదేశానికి తిరిగివచ్చాక వివాహం జరిపించాలని అనుకున్నారు యిరువైపు పెద్దలూ.

కామరాజు తండ్రి బ్రతికున్నప్పుడు కొందరు పేదవాళ్ళకు, ఇళ్లు కట్టుకుని వుండడానికి కొంత స్థలాన్ని యిచ్చాడు. ఇప్పుడు ఆ స్థలం తనదంటూ ఖాళీచేయమని వాళ్ళందరిమీదా కేసు పెట్టాడు కామరాజు. గత విషయాలన్నీ తెలిసిన ధర్మారావు న్యాయానికి కట్టుబడి, కామరాజుకి వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చాడు. దాంతో కేసు పోయింది. ఆ అక్కసుతో కామరాజు తనకు ధర్మారావు యివ్వవలసిన బాకీక్రింద అతని లారీలను కోర్టు ద్వారా

జప్తుచేసితీసుకుపోతాడు. ధర్మారావుకి ఉన్న ఆస్తిపోయింది. శంకర్‌కి పని లేకుండా పోయింది.

అనవసరంగా కామరాజుతో విరోధం పెట్టుకొని తమకేమీ ఆధారం లేకుండా చేశాడని తమ్ముని కొడుకులు ధర్మారావుపై నిందవేస్తారు. ఉన్న ఒక్క ఇల్లయినా వాళ్ళకి ఒదిలిపెట్టి బయటకు పొమ్మంటారు ధర్మారావుని. శంకర్ ధర్మారావుని, లక్ష్మిని గౌరి ఇంటికి తీసుకొస్తాడు. ఇప్పుడు వాళ్ళకు గౌరి యిల్లే ఆశ్రయం అయింది.

అన్నపూర్ణమ్మ ఒకనాడు గౌరి యింటికి వచ్చి; ధర్మారావు స్థితి చూచి వాళ్ళని యీ స్థితికి తీసుకొచ్చిన తన భర్త తరపున క్షమార్పణ చెప్పుకుంటుంది. పని లేకుండా వున్న శంకర్‌ని తమ యింటే డ్రైవర్‌గా వుండమని కోరింది. ధర్మారావు సమ్మతిమీద శంకర్ కామరాజు యింట డ్రైవర్‌గా చేరాడు. కామరాజు దురంతాలన్నీ చూస్తాడు. భార్య చూస్తూ వుండగానే, వ్యభిచారిణులను యింటికే తీసుకొస్తుంటాడు కామరాజు. అన్నపూర్ణమ్మ యీ దృశ్యాలుచూచి కంట నీరుపెట్టుకోవడం గమనించాడు శంకర్. ఎలాగైనా యీ స్థితిని సరిదిద్దాలని నిశ్చయించుకున్నాడు. అన్నపూర్ణమ్మను కన్నతల్లిలా చూసుకుంటాడు.

ఒకనాడు ఒక వన్నెలాడి కామరాజు యింటిలోనికి రాబోయింది. శంకర్ చూచి ఆమెను తూలనాడి బయటకు గెంటేస్తాడు. ఆమె వెంటనే కామరాజుకి టెలిఫోన్‌లో జరిగిందంతా చెబుతుంది. కామరాజు ఉగ్రుడై శంకర్‌ని తన గదిలోనికి పిలిచి చేతిమీద బెత్తంతో బలంగా కొడతాడు. ఇదిచూచి అన్నపూర్ణమ్మ సహించలేక అడ్డుతగలబోయింది. కాని కామరాజు ఆమెను బయటకు పొమ్మన్నాడు. దెబ్బలు తిన్న శంకర్ బయటకు వచ్చాడు. అన్నపూర్ణమ్మ అనునయంగా శంకర్ దెబ్బలకు మందు రాసింది. అన్నం తినిపించింది. ఆ విధంగా శంకర్ మాతృప్రేమను చవిచూశాడు.

మోహన్ అమెరికానుంచి వచ్చాడు. తండ్రి ధర్మా ధర్మారావుకి చేసిన అపకారాన్ని తెలుసుకున్నాడు తండ్రిని అడిగాడు. 'ఆవిషయం యింక మరచిపొమ్మని' లక్ష్మితో పెండ్లి జరగదని చెప్పాడు కామరాజు. అందుకు మోహన్ నిస్పృహజెంది యిల్లువిడిచిపోదామనుకున్నాడు. శంకర్ అతనికి ధైర్యం చెప్పి పరిస్థితిని సరుబాటు చేసుకునే ఉపాయం చెబుతాడు. మరునాడు కామరాజు ఊరిలోని ధనవంతు లందరికి ఒక విందు ఏర్పాటు చేస్తాడు. మోహన్‌ని అందరికీ పరిచయంచేసాడు. ఇంతలో శంకర్

మెయిన్ ఆపుచేస్తాడు. అంతా చీకటి. పెద్ద గందర గోళం. శంకర్ రెండు దీపికలతో మేడపైనుంచివచ్చి కామరాజు ఎదుట నిలుస్తాడు. కామరాజు అంధకారంలో వున్నాడని ప్రేమ, సత్య, జ్యోతులతో అతని హృదయాన్ని వికసింపచేయదలచామని చెబుతాడు శంకర్. మోహన్ తన పెళ్ళి నిర్ణయమైనవిధము, లక్ష్మి వాళ్ళను తనతండ్రి ఎలా మోసం చేసిందీ చెపుతాడు. ఇప్పుడు ధనాశతో వేరే సంబంధం కుదుర్చుకోవడానికి యీ విందు తన తండ్రి ఏర్పాటు చేశాడని - అంతా ఏకరు పెడతాడు. అతిధులందరి ముందూ కామరాజు అవమానపడ్డాడు. మోహన్‌ని యింటినుంచి పొమ్మంటాడు. శంకర్ కూడా వెళ్ళిపోతాడు.

కన్నకొడుకును దూరంచేశాడని అన్నపూర్ణమ్మ కామరాజుపై నిందవేసింది. ఎలాగైనా కొడుకును పిలిపించమని బ్రతిమలాడింది. దీనికంతకూ ధర్మారావే కారణమనుకొని త్రాగినమైకంలో కామరాజు ధర్మారావున్న చోటికి వెళ్ళాడు. అక్కడ ధర్మారావుని నానా దుర్భాషలాడి తలపై కొట్టి వెళ్ళిపోయాడు. దగ్గరేవున్న లక్ష్మి తలకు కట్టుకడుతుంది.

బయటనుంచి వచ్చిన శంకర్ లక్ష్మివల్ల విషయమంతా తెలుసుకున్నాడు. ఉగ్రుడయ్యాడు. కామరాజుని చంపుతానని కత్తి పుచ్చుకు బయలుదేరాడు. ధర్మారావు అడ్డు తగిలినా వినడు. ఇక తప్పనిసరై ధర్మారావు అసలు విషయం బయటపెడతాడు. కామరాజు శంకర్ తండ్రని చెపుతాడు. శంకర్ నిరుత్తరుడయ్యాడు. దుర్మార్గుడైన కామరాజు తన తండ్రా ?!?

శంకర్ యిప్పుడేం చేస్తాడు? తండ్రిని చంపగలడా? తండ్రిలో పరివర్తన ఎలా తీసుకొస్తాడు? పెద్దకొడుకై యింటిని ఎలా సరిదిద్దుతాడు? వీటికి సమాధానాలు వెండి తెరపై చూడండి.

★

— పాటలు —

పాట-1

రచన : సి. నారాయణరెడ్డి   పాడినవారు : ఎస్. జానకి

బఠాణీలు బాబు బఠాణీలు
కాలక్షేపము బఠానీలు
బఠాణీలోయ్‌బాబూ బఠాణీలు
బఠానీలోయ్‌బాబూ బఠానీలు
గరంగరం బఠాణీలు కొనిచూడండి
తాజాతాజా బఠాణీలు రుచిచూడండి
బలేబలే బఠాణీలు బొంబాయిబఠాణీలు
ఘుమాయించు బఠాణీలు గోల్కొండ బఠాణీలు
అమ్మలూ, అయ్యలూ బాబులూ, బేబీలూ ॥బ॥

1. బడిపిల్లలు బఠాణీలు కొంటే గుప్పెడు నోట్లోవేసి
కొరికి తింటే
రారా-అవ్అవ్-బాబా-వావా-
బడిపిల్లలు బఠాణీలు కొంటె గుప్పెడు
నోట్లో వేసి కొరికితింటే
హుషారెక్కి పుస్తకాలు ఊదిపారేస్తారు
ఉఫ్ ఉఫ్-
గంటకో పరీక్షరాసి ఇంటికి తిరిగొస్తారు. ॥బఠాణీ॥

2. పెళ్ళిపిగ్గు ఒదిలిపోని బుల్లెమ్మను చూస్తూ
ఊరకుంటివా అబ్బీ ఊరికే నెమరేస్తూ ఊఊ
హాయ్ హాయ్ హాయ్
గరం గరం బఠాణీలు కాస్తా రుచి చూపెట్టు
పెట్టు రుచి చూపెట్టు
పట్టలేక 'నాథా' అని 'ప్రాణ నాథా' అని
పైబడకుంటే ఒట్టు - ॥బఠాణీ॥

3. తక్ దినదిం ధినధిం ధినకదినా-ధినధింతాంకిట
తక ధీంకిటతక తాంకిటతక ధీంకిట తకధా -
సంగీతం నేర్చుకొనేవాళ్లు - గమపమగమపప్ప -
నిపనిపమగమమ్మ -
తానం తానం తానం తానం తత్తో
సంగీతం నేర్చుకొనేవాళ్ళు
గమ పమ గమ పప్ప అనేవాళ్లు
దవడకింద దబాయించి ఆడిస్తే
కొత్తరాగ మొస్తుంది - గొంతురోగ
మొదులుతూంది

రచన : పాట-2 పాడినవారు :
డా. సి. నారాయణరెడ్డి ఘంటసాల అండ్ పార్టీ

ఈనాడే దసరా పండగ
ఈనాడే దసరా పండగ
అన్నివృత్తుల శ్రమిక శక్తుల
ఆయుధపూజల పండగ ఓ ఓ ఓ ఓ ॥ఈనాడే॥

పొలిమేరలలో పొంచివున్న పెను
దుండగీడుల గుండెలు చీల్చే
కత్తికి పూజ ఈనాడే
కోరస్ : కత్తికి పూజ ఈనాడే
ఫాక్టరీలలో ఇనుమును కాచీ
పరికరాలుగా తీరిచి దిద్దే సుత్తికి పూజ ఈనాడే
కోరస్: సుత్తికి పూజ ఈనాడే రాళ్ళను చీల్చి
కోరస్: ఆ ఆ ఆ ఆ బీళ్ళను దున్ని
కోరస్: ఆ ఆ ఆ ఆ -రాళ్ళను చీల్చి బీళ్ళను దున్ని
రతనాల పంట పండించే నాగలిపూజ ఈనాడే
కోరస్: నాగలిపూజ ఈనాడే
ఈనాడే ఈనాడే ఈనాడే ॥ఈనాడే॥
వందలాది ఎకరాలకు ఇకపై
వారసు డొకడే ఉండడులే
కోరస్: అవి ఊరందరికీ చెందునులే
నోట్ల బలంతో కులికేవాడికి-నూకలుకూడా పుట్టవులే
కోరస్ : నల్లరూకలు అన్నం పెట్టవులే
చెమట వడిపి పనిచేసేవాడే-శిరసెత్తుకుని తిరుగునులే
కోరస్ : పరువుగ బ్రతుకును గడుపునులే
దరిద్రమన్నది ఈ దేశంలో-దరిదాపులలో నిలవదులే-ఈ
పరిణామం ఇక తప్పదులే
కోరస్;తప్పదులే తప్పదులే తప్పదులే ॥ఈనాడే॥

రచన : పాట - 3 పాడినవారు :
డా. సి. నారాయణరెడ్డి రామకృష్ణ

ఎవరునీవు ఎవరునేను
ఎందుకు ఈ అనుబంధం ఇది
ఎవరు కలిపినబంధం ॥ఎవరునీవు॥
రాళ్లూ ముళ్లున్న చోటనే రతనాలూ పూలూ వుంటాయని
దండించు చేయీ వున్న ఇంటనే
దయచూపు చేయీ వుంటుందనీ
ఇపుడిపుడే నాకు తెలిసిందిలే
ఎదలోన తొలిదివ్వె వెలిగిందిలే ॥ఎవరునీవు॥
ఏ కంట కన్నీరు చూసినా
తన కంట కన్నీరు కురిసే దెవరు ,

ఏ ప్రాణి విలవిల లాడినా
తన ప్రాణ మల్లాడి కుమిలేదెవరు?
ఇంకెవరోకాదు ఒక మాతృహృదయం
అది పొందగలిగిన నా జన్మ ధన్యం ॥ఎవరునీవు॥

పాట-4

గౌరి అండ్ లక్ష్మి

రచన : పాడినవారు :
డా. సి. నారాయణరెడ్డి పి. సుశీల, ఎస్.జానకి

లక్ష్మి : చెప్పలేనమ్మా ఆ
చినవాని చిలిపితనం వల
చినవాని చురుకుదనం
గౌరి : చెప్పకముందే ఆ
చిలిపితనం తెలిసిందే నీ
చెంపయెరుపు చెప్పిందే ॥చెప్ప॥
గౌరి : తొలిపొద్దున కొలనులోన జలకమాడుతుంటే
లక్ష్మి : ఊఁ జలకమాడుతుంటే
గౌరి : గట్టుమీద పెట్టిన చీరకొట్టుకు పోయాడే
ఆ చీరతోనె నీమనసును చుట్టుకుపోయాడే॥
లక్ష్మి : పొద్దుగూకే యేళలో నువు పూలుకోస్తూవుంటే
గౌరి : ఆ పూలు కోస్తూవుంటే
లక్ష్మి : చల్లచల్లగ చేరుకొని నీ కళ్ళు రెండూ మూశాడే
వెచ్చ వెచ్చని ముద్దులిచ్చి వెళ్ళొస్తానన్నాడే॥
లక్ష్మి : అద్దరాతిరి ఐనగానీ నిద్దరరానన్నదే
గౌరి : ముద్దులరుచి యేమొగాని మోజుతీరకున్నదె
లక్ష్మి : అమ్మమ్మో వాడెంతటి అల్లరి చేతలవాడే
గౌరి : అల్లరిలోనె యెంతటి చల్లదనం చూపాడే॥
లక్ష్మి : చెప్పలేనమ్మా ఆ చినవాని చిలిపితనం
గౌరి : చెప్పలేనమ్మా వలచినవాని చురుకుదనం

రచన : పాట - 5 పాడినవారు :
డా. సి. నారాయణరెడ్డి ఎస్. వరలక్ష్మి

తమ గొంతు నులిమే వారికే
సిగలందు అందాలు చిందును పూలు
తనమేను నరికె గొడ్డలికే
అందించు గంధాలు చందన తరువు
అంతటి గుణరాశి ఒక మాతృహృదయం
అది పొందగలిగిన ఆజన్మ ధన్యం
ఎవరు నీవు ఎవరు నేను
ఎందుకు ఈ అనుబంధం ఇది
ఎవరు కలిపిన బంధం ॥

శ్రీ పద్మనాభ, విజయవాడ-2.

తారాగణం శోభన్‌బాబు, కాంచన, నాగభూషణం, నాగయ్య, ఎస్. వరలక్ష్మి
వివేకానంద్, రమణారెడ్డి (గెస్ట్), సాక్షి రంగారావు, కె. వి. చలం, పొట్టి ప్రసాద్, ఏచూరి
మాడా వెంకటేశ్వరరావు, పుష్పలత (గెస్ట్), జయ, సలీమా ....మరియు
చలపతిరావు, అమర్‌ప్రసాద్-రత్నశ్రీ-సూర్యనారాయణ-కుమార్-మోహన్-జయవిజయ-ఇందిర మొ॥

సాంకేతికవర్గం

మాటలు : సముద్రాల (జూనియర్)
పాటలు : డా. సి నారాయణరెడ్డి
నేపథ్యగానం : ఘంటసాల-పి. సుశీల ఎస్. జానకి
రామకృష్ణ-ఎస్. వరలక్ష్మి
ఫొటోగ్రఫీ : శ్రీకాంత్
శబ్దగ్రహణం పాటలు : కణ్ణన్ (భరణి)
కోటేశ్వరరావు (జెమిని)
మాటలు : శేఖర్ (సత్యా)
రీ రికార్డింగ్ : కణ్ణన్ (భరణి)
స్టుడియో : సత్యా స్టుడియో (ప్రై) లిమిటెడ్
కళ : బి. చలం
ఎడిటింగ్ : ఎస్. పి. యస్. కృష్ణ
నృత్యం : బి. జయరాం

నిర్మాతలు :
శ్రీకాంత్ నహతా - శ్రీకాంత్ పటేల్

దుస్తులు : సి. కణ్ణన్
మేకప్ : అప్పారావు పీతాంబరం
కోటేశ్వరరావు-కృష్ణ సీతారాం
ప్రొడక్షన్ : ఎమ్ వి. సుబ్బారావు-ఎన్. ఆర్. కె మూర్తి
స్టంట్ : పరమశివం
స్టిల్స్ : వృషభేంద్రయ్య
పబ్లిసిటీ డిజైన్స్ : పార్థన్
ప్రెస్ రిలేషన్స్ : భరద్వాజ
ప్రెస్ పబ్లిసిటీ : మాలీస్
సెట్ ప్రాపర్టీస్ : సినీ క్రాఫ్ట్స్
అవుట్‌డోర్ : ఎక్విప్‌మెంట్ హైరర్స్
ప్రొడక్షన్ కంట్రోలర్ : ఎన్. రామదురై
అసోసియేట్ డైరక్టర్స్ : కె. రాఘవేంద్రరావు, ప్రకాశరావు
ఎక్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ :
మధుభాయ్ పటేల్